TGTEL/2026/A1889

# హైదరాబాద్ మిర్రర్

ప్రతి ఉదయం.. జన హృదయం

ఎడిటర్ & పబ్లిషర్ : మాకం గంగాధర్ సంపుటి : 01 సంచిక :63 03 బుధవారం, జూన్ 2026 వెల : 5/-

Circulation : Hyderabad, Rangareddy, Nalgonda, Yadadri Bhuvanagiri, Suryapet, Mahabubnagar, Khammam, Nizamabad, Sangareddy, Adilabad



02

మద్రాస్ హైకోర్టులో సిఎం విజయ్‌కు ఊరట



02

ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక

- రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు



## త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల

హైదరాబాద్, జూన్ 2

హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు.

మిగతా 2లో

# తెలంగాణ కోటి రత్నాలవీణ

- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం

## కర్నాటక సిఎంగా నేడు శివకుమార్ ప్రమాణం

ఆయనతో పాటు మరో పదిమంది మంత్రులకు అవకాశం

లోక్‌భవన్‌లో సాయంత్రం 4గంటలకు ప్రమాణ కార్యక్రమం

రాహుల్ సహా పలువురు కాంగ్రెస్ నేతల హాజరు



బెంగళూరు,జూన్2
హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి

కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ 3న బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు.

మిగతా 2లో

## నాలుగు కోట్ల ప్రజల జాగీరు తెలంగాణ

నీ అయ్య జాగీర్ కాదు మిస్టర్ పవన్

తెలంగాణపై అక్కసు వెళ్లగక్కడమే తెలుసు

పవన్ మీడియా వ్యాఖ్యలపై మండిపడ్డ పొన్నం



హైదరాబాద్,జూన్2 హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల జాగీరు..

మిగతా 2లో

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగు లేదు

- తమతో పోటీకి దిగే ప్రత్యర్థులే లేరు
- రాష్ట్ర అభివృద్ధికి కేబినేట్ జట్టుగా పనిచేస్తోంది
- తామంతా నూరుశాతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
- ధాన్యం సేకరణ వైఫల్యం మమ్మాటికీ బిజెపిదే
- మీడియతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం,జూన్2 హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై మీడియా దృష్టి పెట్టాలని.. ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి ఒక్కరూ సర్ మ్యాపింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణ అవతరణ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులే లేరని వ్యాఖ్యానించారు. 'రైతు వ్యతిరేక పార్టీ భాజపానే. పని చేసే పార్టీలకు ప్రచారం అవసరం లేదు. అసెంబ్లీ, ఎంపీ, మున్సిపల్ ఎన్నికల్లో మా సత్తా చూపించాం.జిల్లా పరిషత్ ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క తెలిపారు.ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించే అంశంపై ప్రభుత్వం చాలా బలంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

మిగతా 2లో

## భారత్‌లో ఎబోలా టెన్షన్...

02

ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి

అప్రమత్తమైన భారత ప్రభుత్వం

## సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

కూటమి నేతలతో సమన్వయం చేసుకుని సాగాలి

మన ఓట్లు తీసేందుకు గొడ్డలి పార్టీ కుట్ర చేసే యత్నం

ప్రతి ఒక్కరూ సైతికిల్ వాడాలి..నేరుగా ప్రజలను కలవాలి


పని చేయని వారిని నిర్మొహమాటంగా పక్కన పెట్టేస్తా

ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



02

## కవిత పార్సిల్ రాజకీయం



02

మీకు ముఖ్యమంత్రి పదవి ఎందుకు కవిత?

విగ్రహాలు కూల్చడానికి కుర్చీ కావాలా?

ప్రాంతాల మధ్య విద్వేషాలు రగల్చడానికా?

కవితకు బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్

## తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

02

ఆర్ అండ్ బిలో

222 ఖాళీ ఇంజనీర్ల భర్తీ

నోటిఫికేషన్ ఇచ్చిన టిజి పబ్లిక్ సర్వీస్ కమిషన్

## జనసేన పుట్టిందే తెలంగాణలో

- అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది
- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చుకున్నా
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం
- ఎవరి తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ



02

# తెలంగాణ కోటి రత్నాలవీణ

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్, జూన్ 2 హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి**

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

## భారత్‌లో ఎబోలా టెన్షన్..

**న్యూఢిల్లీ,జూన్2 హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి**

కాంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్'గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

మొదటిపేజీ తరువాయి

## జనసేన పుట్టిందే తెలంగాణలో

**హైదరాబాద్,జూన్2 హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి**

తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించానని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. తన పీక కోసినా కూడా భయపడేది లేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని తెలిపారు. తనను ఎన్ని తిట్టినా పట్టించుకోనన్నారు. తెలంగాణలో ఉపాధి లేకపోతే తాను కారణమా? అని రాజకీయ పార్టీల నాయకులను ఆయన సూటిగా నిలదీశారు. మద్రాస్‌లో ఉన్న చిత్రపరిశ్రమ ఇక్కడికి ఎలా వచ్చిందన్నారు. ఆంధ్రా వాళ్లను తిడుతుంటే వాళ్లు ఇక్కడెలా ఉంటారన్నారు. ఇంకెంతకాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారంటూ తెలంగాణలోని నాయకులకు ఆయన సూటిగా ప్రశ్నించారు. సడెన్‌గా ఇక్కడికి రావొద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు గౌరవం ఉందన్నారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని.. అలా చేస్తే తనను ఇక్కడ ఉండనిస్తారా? అని ఆయన సూటిగా నిలదీశారు. తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే.. దానిని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానన్నారు. గద్దర్‌తో తనకు చాలా సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు గద్దర్ తెలుసునన్నారు. గద్దర్ ఒంట్లో బుల్లెట్లు దిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని రాజకీయ పార్టీల నేతలను పవన్ కల్యాణ్ సూటిగా ప్రశ్నించారు. గద్దర్ తమ పార్టీ కార్యాలయానికి వచ్చేవారని గుర్తు చేశారు. గద్దర్ బతికున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు? అంటూ తనను ప్రశ్నిస్తున్న నేతలకు పవన్ కల్యాణ్ చురకలంటించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతమైనదన్నారు. తెలంగాణపై తనకు కొత్తగా వచ్చిన ప్రేమ కాదని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక
## రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ,జూన్2 హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. 'వికసిత్ భారత్' సంకల్పాన్ని సాకారం చేయడంలో భాగంగా.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానానికి, ప్రగతి పథానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పూర్తి మద్దతునిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. 'ఎక్స్'వేదికగా ప్రధాని మోదీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలు తమ సృజనాత్మకతకు, వ్యాపార దృక్పథానికి ప్రసిద్ధులు. ఈ రాష్ట్రం ధైర్యానికి, సంకల్పానికి,పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన గొప్ప చరిత్ర, వైభవోపేతమైన సంస్కృతిని కలిగి ఉంది.

మొదటిపేజీ తరువాయి

## నాలుగు కోట్ల ప్రజల జాగీరు తెలంగాణ

తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల జాగీరు.. నీ అయ్యా జాగీరు కాదంటూ జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో జనసేనాని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీభవన్ వేదికగా స్పందించారు. మిస్టర్ పవన్ కల్యాణ్.. ఇది మా అయ్య జాగీరే అని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ ఇక్కడికి వచ్చి పీకేదేంటని ఆయన ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్ అని అభివర్ణించారు. తన దగ్గర డబ్బులు ఉంటే తాను కూడా పవన్‌తో ఒక క్యారెక్టర్ చేయిస్తానన్నారు. తెలంగాణపై పవన్ కల్యాణ్ మరోసారి అక్కసు వెళ్లగక్కారంటూ మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తి పవన్ అని తెలిపారు. గద్దర్‌కు కారు కొనిచ్చా అని చెప్పినందుకు ముందు క్షమాపణ చెప్పాలంటూ పవన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. చనిపోయిన వారి గురించి మాట్లాడాల్సిన అవసరం ఏంటని ఏపీ డిప్యూటీ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. తనకి ఆంధ్రాలోనే దిక్కు లేదని పవన్ చెప్పుకున్నాడని వ్యంగ్యంగా అన్నారు. ఉద్యమ సమయంలో కూడా ఆంధ్రా వాళ్ళని మేం ఏం అనలేదని పేర్కొన్నారు. మేం ఆంధ్రా వాళ్ళని ఏదో అన్నట్టు పవన్ కల్యాణ్ అబద్దాలు చెబుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో ఏ బిల్లు చేసినా తలుపులు మూసే పాస్ చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. కొండగట్టుకు ఇచ్చిన పైసలు మీ అయ్యా జాగీరా? అని సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మీటింగ్ పెట్టడం గెలకడం కాదా? అంటూ అసహనం వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

## సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

**అమరావతి,జూన్2 హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెదేపా ఎమ్మెల్యేలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జనసేన, భాజపాతో కలిసి సమన్వయం చేసుకొని 'సర్'ని పర్యవేక్షించాలన్నారు. తెదేపా ప్రధాన పార్టీగా ఉన్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 'సర్'పై తెదేపా ఎమ్మెల్యేలకు చంద్రబాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. శిక్షణ తరగతులకు హాజరుకాని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2002 తర్వాత ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. మన ఓట్లు తీసేసి.. వాళ్ల ఓట్లు పెట్టేలా కుట్రలకు గొడ్డలి పార్టీ వెనుకాడదు. 'సర్' సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మాకేం సంబంధం లేదన్నట్లుగా ఎంపీలు ఉంటే సరికాదు. జులై 14 లోపు ఓట్లు ఉండేలా చూసుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి. పార్టీ ఉంటేనే ప్రభుత్వం వస్తుందనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. సైకిల్ పవర్ చూపించేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ సైకిల్ వాడండి. దీని వల్ల ఖర్చు సున్నా.. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఎలక్ట్రిక్ సైకిల్‌పై వీలైనన్ని ఎక్కువ ఇళ్లకు తిరుగుదాం. ఈ నెల 4న ఎన్డీయే సమావేశం తర్వాత భవిష్యత్ కార్యాచరణ చేపడతాం. 2024లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో పెరగాలి. ప్రతి బుధవారం పార్టీ క్యాలెండర్ తప్పనిసరిగా అమలు కావాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఎన్డీఏ సమన్వయ కమిటీల నియామకం జరగనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో మిత్రపక్షాలను కలుపుకువెళ్లాలని.. బలం ఎక్కువా తక్కువా అనేది అనవసరమని, అటువంటి ఆలోచనలు కూడా పెట్టుకోవద్దన్నారు. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్యేలకు సీఎం స్పష్టం చేశారు. ఈ నెల 4న ఎన్డీఏ నేతల సమావేశం జరగనుందని తెలిపారు. జెండా మోయాలంటే జెండా ద్వారా వచ్చిన అధికారంలో కార్యకర్తలను భాగస్వామ్యులను చేయాల్సిందే అని చెప్పారు. పదవి ఎవరికీ శాశ్వతం కాదని.. పనిచేసినంత కాలం పదవికి ఢోకా ఉండదని సీఎం అన్నారు. పని చేయకపోతే నమస్కారం పెట్టి ఎటువంటి మొహమాటం లేకుండా పక్కనపెట్టేస్తానని తేల్చిచెప్పేశారు. ఎవరూ వన్ టైం ఎమ్మెల్యేగా మిగిలిపోవద్దన్నారు. అమెరికన్ డెమోక్రసీలో రెండు సార్లు మాత్రమే ఎన్నికయ్యేందుకు అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. 'మన దగ్గర ప్రజలు మెచ్చినంత కాలం మనం ఎమ్మెల్యేగా ఉండవచ్చు. ఎమ్మెల్యేల ప్రవర్తన బాగుంటే.. ఓట్లు పడతాయి.. ప్రజలు ఆదరిస్తారు. ఎమ్మెల్యేల ప్రవర్తన బాగోలేకపోతే ఓట్లు పోతాయి..

మొదటిపేజీ తరువాయి

## మద్రాస్ హైకోర్టులో సిఎం విజయ్‌కు ఊరట
## ఐటి చట్టం కింద చర్య కోరుతూ వేసిన పిటిషన్ కొట్టివేత

**చెన్నై,జూన్2 హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు మద్రాసు హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. ఆయనపై దాఖలైన ఒక కీలక పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. విజయ్ తన ఆదాయ వివరాలను దాచిపెట్టారనే ఆరోపణలపై మనీలాండరింగ్ చట్టం కింద దర్యాప్తు జరపాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. చీఫ్ జస్టిస్ ఎస్.ఏ. ధర్మాధికారి, జస్టిస్ జి. అరుల్ మురుగన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ కేసుపై విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా, పిటిషనర్ తాను దాఖలు చేసిన అభ్యర్థనను వెనక్కి తీసుకుంటామని కోర్టును కోరారు. దీనికి అంగీకరించిన న్యాయస్థానం, పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతి ఇస్తూ కేసును ముగించింది. 2015లో విజయ్ నివాసంలో ఆదాయపన్ను శాఖ (ఐటీ) అధికారులు సోదాలు నిర్వహించారు.

మొదటిపేజీ తరువాయి

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగు లేదు

ప్రస్తుత తెలంగాణ మంత్రివర్గం రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక టీమ్‌లా అద్భుతంగా పనిచేస్తోందని డిప్యూటీ సీఎం కొనియాడారు. అందరి లక్ష్యం తెలంగాణ అభివృద్ధి మాత్రమేనని, క్షేత్రస్థాయిలో పనిచేసే పార్టీలకు ఎలాంటి ఆర్భాటపు ప్రచారాలు అవసరం లేదని, ప్రజలకు సేవ చేయడమే తమ మొదటి ప్రాధాన్యతని స్పష్టం చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ , మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుందని గుర్తు చేస్తూ.. ప్రస్తుత ప్రభుత్వ పాలనకు తాను వంద శాతం మార్కులు వేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇదే ఊపుతో రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికలపై కూడా ప్రభుత్వం త్వరలోనే సరైన నిర్ణయం తీసుకుంటుందని, 2028 లో జరిగే తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ప్రత్యర్థులే ఎవరూ లేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, రాజకీయ పరిణామాలు , ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా అధికారులు పనిచేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పథకం అత్యంత అద్భుతంగా నడుస్తోందని, ప్రజలందరూ ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఈ పథకం సజావుగా సాగడం కోసం ప్రభుత్వం ప్రతి నెలా 150 కోట్ల నిధులను కేటాయిస్తోందని వెల్లడించారు. ఈ పథకం ద్వారా పేదలకు 10 లక్షల వరకు వైద్య బీమా కవరేజ్ లభిస్తుందని, ప్రభుత్వంలో పూర్తి బాధ్యతాయుతమైన విధివిధానాలు ఉన్నాయని చెప్పారు. వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి వీలుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో కొత్తగా 10 వేల బెడ్‌లను పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు.

మొదటిపేజీ తరువాయి

## కర్నాటక సిఎంగా నేడు శివకుమార్ ప్రమాణం

ఆయనతో పాటు మరో 10 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో డీకే శివకుమార్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారంనాడు చర్చలు జరిపిన అనంతరం తొలివిడత క్యాబినెట్ కూర్పునకు సంబంధించిన కసరత్తు పూర్తయినట్టు చెబుతున్నారు. కొద్ది రోజుల వ్యవధిలోనే మంత్రివర్గ విస్తరణ కూడా ఉంటుందని ఆ వర్గాలు తెలిపాయి. బెంగళూరులోని లోక్ భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, పలువురు సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. డీకే శివకుమార్‌తో పాటు ప్రమాణస్వీకారం చేసేవారిలో..కేజే జార్జ్, జి.పరమేశ్వర, రామలింగా రెడ్డి, కృష్ణ బైరేగౌడ, యూటీ ఖదెర్, మల్లనగౌడ బసనగౌడ పాటిల్, సతీష్ జార్కిహోళి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, లక్ష్మీ బెబ్బాల్కర్‌లు ఉన్నారు.పరిమిత అతిథుల సమక్షంలో నిరాడంబరంగా ఈ కార్యక్రమం నిర్వహించాలనుకుంటున్నట్లు శివుమార్ తెలిపారు. పార్టీ కార్యకర్తగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన తాను సీఎం స్థాయికి ఎదగడం వెనక గాంధీ కుటుంబం ఉందని డీకే శివకుమార్ పేర్కొన్నారు. ఒక యువ కార్యకర్తగా తనలోని సామర్థ్యాన్ని దివంగత పీఎం రాజీవ్ గాంధీ గుర్తించారని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

**హైదరాబాద్: మిర్రర్ ప్రతినిధి**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరో కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్హత కలిగిన అభ్యర్థులకు ఇది మంచి అవకాశంగా మారనుంది. రోడ్లు, భవనాల శాఖలో మొత్తం 222 ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు, 19 ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి జూన్ 18 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎఇఇ పోస్టులకు జూలై 13 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు జూలై 15 వరకు గడువు కల్పించారు. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, వయోపరిమితి, ఇతర నిబంధనలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. నియామక ప్రక్రియలో భాగంగా రాత పరీక్షలను ఆగస్టు 10 నుంచి 17 వరకు నిర్వహించనున్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులను తుది ఎంపికకు పరిగణలోకి తీసుకుంటారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు కమిషన్ అధికారిక నోటిఫికేషన్‌ను పరిశీలించాలని సూచిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

## కవిత పార్సిల్ రాజకీయం

**అమరావతి, జూన్ 2మిర్రర్ ప్రతినిధి**

కవిత చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. విగ్రహాలు కూల్చడానికి, ప్రాంతాల మధ్య విద్వేషాలు రగల్చడానికి మీకు ముఖ్యమంత్రి పదవి కావాలా కవిత గారు? అంటూ ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కావాలంటే మీకు 'జింఖానా గ్రౌండ్' అంత విశాలమైన హృదయం ఉండాలి; అంతే తప్ప చంచల్‌గూడ జైలు అంత చిన్న మనసు ఉండకూడదు అంటూ గతంలో ఆమె జైలుకు వెళ్లిన ఉదంతాన్ని గుర్తు చేస్తూ పరోక్షంగా సంచలన సెటైర్లు వేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండాలనుకునే వారు సమాజాన్ని జోడించేలా మాట్లాడాలి కానీ, ఇలా విగ్రహాలు పగులగొడతామంటూ విద్వేషాలు రెచ్చగొట్టడం తగదని హితవు పలికారు. ఇదే తరుణంలో హైదరాబాద్‌లో జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ నిర్వహించ తలపెట్టిన తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ కు పోలీసులు అనుమతి నిరాకరించడంపై కూడా విష్ణువర్ధన్ రెడ్డి స్పందించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయనే సాకుతో సభను అడ్డుకోవడం వెనుక కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. ఒక పక్క విపక్షాలు సెంటిమెంట్‌ను వాడుకుంటుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేళ పాత గాయాలను రేపుతూ, విగ్రహాల కూల్చివేత రాజకీయాలకు పిలుపునివ్వడం ద్వారా కవిత సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారాలని చూశారు. కానీ, దానికి విష్ణువర్ధన్ రెడ్డి ఇచ్చిన చంచల్‌గూడ కౌంటర్ సోషల్ మీడియాలో మరింత చర్చకు కారణం అవుతోంది. అంతకుముందు తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రాంతీయ విభేదాల మంటలు రాజుకుంటున్నాయి. ఇటీవల కల్వకుంట్ల కవిత స్థాపించిన తెలంగాణ రక్షణ సేన నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ నేతలను ఉద్దేశించి ఆమె చేసిన తీవ్ర వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య పొలిటికల్ హీట్‌ను పెంచాయి. దీనిపై భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి గట్టిగా కౌంటర్ ఇవ్వడంతో ఈ వివాదం సరికొత్త మలుపు తిరిగింది. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఏపీ నేతలను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేశారు. మేము అధికారంలోకి రాగానే ఇక్కడున్న ఆంధ్రా నాయకుల విగ్రహాలను పగలగొట్టి, వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయవాడకు పార్సిల్ చేస్తాం అంటూ ఆమె తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ పెట్టాలనుకోవడంపై మండిపడుతూ.. ముందు ఆయన తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పటాన్‌చెరు లో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, వి. ఆదర్శ్ రెడ్డి, మాద్రి పృథ్వీరాజ్





**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 02:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పటాన్‌చెరులో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ ప్రతిజ్ఞ నిర్వహించి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ఉద్యమకారులను సన్మానించి వారి సేవలను కొనియాడారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండల కార్యాలయం, జీహెచ్ఎంసీ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాద్రి పృథ్వీరాజ్ తెలంగాణ ఉద్యమ వీరులకు, అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారమైన రోజు జూన్ 2 అని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు కెసీఆర్ నాయకత్వం చారిత్రాత్మకమైంది" అని పేర్కొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 02:**





తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు ని ఆయన జన్మదినం సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హరీష్ రావు సంపూర్ణ ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో హరీష్ రావు గారు విశిష్ట పాత్ర పోషించారని అన్నారు. ముఖ్యంగా నీటిపారుదల, రైతు సంక్షేమం, వైద్య ఆరోగ్య రంగాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజా నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేస్తూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న హరీష్ రావు కి ప్రజల్లో విశేష ఆదరణ ఉందని తెలిపారు. రేపు తిరుపతి పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ముందస్తుగా ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటేష్ గౌడ్, జిన్నారం మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హరీశ్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాద్రి పృథ్వీరాజ్

**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 02:**



తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీశ్ రావు జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, రైతాంగ శ్రేయస్సు కోసం విశేష సేవలందించిన హరీశ్ రావు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదిం చుకున్న నాయకుడని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేస్తూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం ఆయనదని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో హరీశ్ రావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు పొందాలని, భవిష్యత్తులోనూ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాలై ముద్దు

- ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల ప్రిన్సిపాల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన

- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 02( హైదరాబాద్ మిర్రర్):**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రిన్సిపల్ లు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో విద్యారంగాని అభివృద్ధి చెందుటకై సమీక్ష సమావేశం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ లు ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ తమ స్కూల్ కాలేజీలలో మౌలిక సదుపాయాల గురించి సర్పంచ్ కి వివరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో, కాలేజీలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందించి మీ యొక్క సమస్య తీర్చుతారని, మన పాఠశాలలు, కాలేజ్, కార్పొరేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను డెవలప్మెంట్ మునుగోడు శాసనసభ్యులు రాజ్ గోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో విద్యారంగాన్ని ఎంతో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తాం..ప్రస్తుతం విద్యా కాస్ట్లీ గా మారిపోయింది కావున తల్లిదండ్రుల మీద విద్య మోయలేని భారంగా తయారయిందని విద్యార్థినీ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ఎన్నో పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగం పొందినటువంటి టీచర్ల ద్వారా విద్యను అభ్యసిస్తే విద్యార్థినీ విద్యార్థుల నేను భరోసాగా ప్రతి స్కూలుకు ఒక వార్డు సభ్యుణ్ణి ఇన్చార్జిగా ఏర్పాటు చేసి అనునిత్యం స్కూల్ లపై పర్యవేక్షణ ఉంటుందని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి,కాలేజీ ప్రిన్సిపాల్, అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు





## రాజాపేట లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాజాపేట, జూన్ 02( హైదరాబాద్ మిర్రర్):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజాపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. తెలంగాణ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ అకుంఠిత దీక్షతో రాష్ట్రానికి స్వాతంత్ర్యం సిద్ధించిదని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి డిల్లీ మెడలు వంచిన ఉద్యమనేత కేసీఆర్ అని కొనియాడారు. తొలి సీఎం గా రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సంస్కరణలు చరిత్రలో నిలిచిపోయాయని స్పష్టం చేశారు. 30 నెలల రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకపడిందన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సింగిల్ విండో కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్,జూన్ 2, హైదరాబాద్ మిర్రర్ :**



యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో మంగళవారం సంఘ చైర్మన్ చింతల దామోదర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. సంఘ సభ్యులకు,రైతులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగం మెంబెర్స్ చెన్నగొని అంజయ్య గౌడ్,గుండెబోయిన రూపమ్మ మల్లయ్య, పబ్బతి వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి, సంఘం కార్యదర్శి వై రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్,జూన్ 2, హైదరాబాద్ మిర్రర్ :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.మన్మథ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మన్మథ కుమార్ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కె. యాదగిరి, కృష్ణమాల్, నర్సిరెడ్డి, రవీందర్, రాంబాబు తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎస్ బి, ఇంటెలిజెన్స్ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొని జెండా వందనం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.




## వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్,జూన్ 2, హైదరాబాద్ మిర్రర్ :**

యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు, సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## కూరెళ్ల శ్రీనివాస్ కు రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి

- ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన కూరెళ్ల శ్రీనివాస్

**చౌటుప్పల్, జూన్ 2, హైదరాబాద్ మిర్రర్:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, విద్యా వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన "ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అండ్ కల్చర్ డే" రాష్ట్ర స్థాయి పోటీలలో ఉపాధ్యాయుల విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లా తరఫున యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ మండలం, లింగోజిగూడెం గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ కు చెందిన ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ పాల్గొని రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి జిల్లాకు గౌరవం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2, 2026న హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నవీన్ నికోలస్, కమిషనర్,డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ చేతుల మీదుగా ఆయన బహుమతిని అందుకున్నారు. కూరెళ్ల శ్రీనివాస్ సాధించిన ఈ విజయం యాదాద్రి భువనగిరి జిల్లా విద్యా రంగానికి గర్వకారణమని, కళలు, సృజనాత్మకత పట్ల ఆయనకున్న ఆసక్తి, నిబద్ధతకు ఇది నిదర్శనమని విద్యాశాఖ అధికారులు, జడ్.పి.హెచ్.ఎస్ లింగోజి గూడెం ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

## - మువ్వన్నెల జెండాను ఎగురవేసిన - సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, జూన్ 02

( హైదరాబాద్ మిర్రర్):

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా సర్పంచ్ మువ్వన్నెల జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా





గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సర్పంచ్ ఈ కార్యక్రమంలో ఎంపీఓ వేజన్న , పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్,వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్ పట్నం బాలకృష్ణ గౌడ్, సభావత్ రఘు నాయక్, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్, మహమ్మద్ హలీమా యూసఫ్ ఖాన్, సింగపంగా ప్రశాంతి రమేష్, మాజీ సర్పంచ్ మాజీ నరసింహ, కారోబార్ పున్నశీ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు అంజయ్య, రాచకొండ రమేష్, సిపిఐ నాయకులు పల్లె గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పాలకూర సతీష్ గౌడ్ క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ వెంకటేష్, రిపోర్టర్ సింగం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దుల మురళి, మారగోని శంకర్ గౌడ్, ఎండి పురుషుద్దీన్ (గౌస్ )లింగంపల్లి జంగయ్య, సురపల్లి మోహన్, వివిధ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం జి.హెచ్.యం.సి సర్కిల్-16 పరిధిలోని జిల్లెలగూడ లలితా నగర్ చౌరస్తాలో స్వాగత్ గ్రాండ్ ఎదురుగా బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించి అనంతరం తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమకారుడు యాదగిరిచే బి.ఆర్.యస్ పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం మీర్ పేట్ చౌరస్తాలో పార్టీ జెండాను ఎగురవేసి జిల్లెలగూడ చందన చెరువు కట్ట పైన గల అమరవీరుల స్థూపం దగ్గరకు చేరుకొని తెలంగాణ రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.




# బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 2, హైదరాబాద్ మిర్రర్ :

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కడారి కల్పన యాదవ్ మాట్లాడుతూ.. ఎందరో తెలంగాణ బిడ్డల ప్రాణ త్యాగాలతో తెలంగాణ ఏర్పడిందన్నారు. కేంద్ర మాజీ మంత్రివర్యులు స్వర్గీయ సుష్మా స్వరాజ్ చొరవతో తెలంగాణ ఆవిర్భవించిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్, 2 వ వార్డు కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగొని శంకరయ్య, సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, నల్ల అంజయ్య యాదవ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఊడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, కడారి ఐలయ్య,చికూరి వెంకటేశం, గుర్రం రవీందర్,అమృతం దశరథ, గుండెబోయిన వేణు,వంగాల రమాకాంత్ ,చెరుకు శివ, ఎడ్ల జగన్,వరగంటి భాను ప్రకాష్, చెన్నగోని శివప్రసాద్, గుండెపల్లి వెంకట్ రెడ్డి, కాసోజు గోపి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బడిబాట పిల్లలను పట్టిస్తాం కానీ... చదువు చెప్పే సార్లు ఊరూ బాట పట్టాలి

## ప్రజా చైతన్య యాత్రలో తల్వార్ తాత

సంస్థాన్ నారాయణపురం, జూన్ 02( హైదరాబాద్ మిర్రర్):

వేసవి ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల మధ్యకు వెళ్లి సామాజిక చైతన్యం కల్పిస్తున్న తల్వార్ తాత (కొప్పు సంజీవ్) ప్రజా చైతన్య పాదయాత్ర ప్రజల ప్రశంసలు అందుకుంటోంది.మంగళవారం నారాయణపురం గ్రామానికి చేరుకున్న యాత్ర బృందానికి గ్రామ ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి తమ మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడం, యువతను గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా చైతన్యం కల్పించడం వంటి లక్ష్యాలతో ఈ యాత్ర కొనసాగుతోందన్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా తల్వార్ తాత తన సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు. ముఖ్యంగా యువత భవిష్యత్తు, విద్య, ఆరోగ్యం, సామాజిక విలువల పరిరక్షణపై ఆయన చేస్తున్న ప్రచారం గ్రామీణ ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారుతోంది "విద్యే అభివృద్ధికి పునాది -- మత్తు పదార్థాలకు దూరమే యువతకు భవిష్యత్తు" అనే సందేశంతో కొనసాగుతున్న ఈ ప్రజా చైతన్య యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత, విద్యార్థుల భవిష్యత్తు, యువతలో పెరుగుతున్న గంజాయి, డ్రగ్స్, మద్యం వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో సానుకూల మార్పు రావాలంటే విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత ఎంతో అవసరమని తల్వార్ తాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్-16 కార్యాలయ ఆవరణలో మంగళవారం ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి పనులలో సర్, సెన్సస్ వర్క్ ని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాధించిన ప్రగతి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరియు స్థానిక సంస్థల పాత్రను వివరించారు. అనంతరం అధికారులు, కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, పాల్గొన్న అధికారులు, సిబ్బందికి డిప్యూటీ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, ప్రవీణ్ కుమార్, అభినయ్ కుమార్, హరీష్, గంగ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్స్ కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి సత్కారం పొందిన ప్రధానోపాధ్యాయుడు నిరంజన్‌కు ఘన సన్మానం

## - మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి అభినందనలు

గండిపేట్ : హైదరాబాద్ మిర్రర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన విద్యావేత్తలను సత్కరించింది. ఈ సందర్భంగా పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మణికొండలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న వి. నిరంజన్ రాష్ట్ర ప్రభుత్వ సత్కారాన్ని అందుకున్నారు. ఆయనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు.రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన నిరంజన్‌ను మణికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో నేడు మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణ రెడ్డి సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, నిరంజన్ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తూ, క్రమశిక్షణతో పాటు విలువల ఆధారిత విద్యను అందిస్తున్నారని కొనియాడారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ పాఠశాలకు, మణికొండకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దశరథ్ నాయక్, నాయకులు మహమ్మద్ బషీర్, శ్రవణ్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని నిరంజన్‌ను అభినందించారు.





# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

## కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉండే

## చెన్నూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు డా. రాజా రమేష్ బాబు

రామకృష్ణాపూర్,జూన్ 2 (హైదరాబాద్ మిర్రర్ )

రామకృష్ణాపూర్ బీఆర్ఎస్ పార్టీపట్టణ కార్యాలయం వద్ద మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు,అభిమానుల మధ్య గులాబీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చెన్నూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ బాబు మాట్లాడుతూ అన్ని వర్గాలు, కులాలు,మతాలను ఏకం చేసి, పట్టుదలతో పోరాడి తెలంగాణ సాధించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఎంతో మంది విద్యార్థులు,యువత ప్రాణాలర్పించిన త్యాగఫలితమే తెలంగాణ





అని,కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా సాగిందని గుర్తుచేశారు.అమలు కాని హామీలు,ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను విస్మరిస్తోందని ఆయన విమర్శించారు.ఉద్యమ సమయంలో విద్యార్థులపై తుపాకీ ఎక్కుపెట్టి,నాడు ఆంధ్రా పాలకుల వద్ద మడుగులు నొక్కిన రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనే నైతిక అర్హత లేదని దుయ్యబట్టారు.యావత్ తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని,మరో రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేసి బంగారు తెలంగాణను నిర్మించుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిశెల సంధ్యారాణి,కౌన్సిలర్లు శశి కుమార్,వేనంక శ్రీనివాస్,భూమా గౌడ్,జక్కబోయిన మంజుల,కొప్పి రాజా శేఖర్,సీనియర్ నాయకులు కంభగోని సుదర్శన్ గౌడ్,రామిడి కుమార్,జాడి శ్రీనివాస్,చంద్రమౌళి,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్ పేట్ లార్డ్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)

బడంగ్ పేట్ లార్డ్స్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. తెలంగాణ తొలి విడత ఉద్యమం నుండి మలివిడత ఉద్యమం కొరకు జరిగిన పరిణామాలు దానివల్ల సాధించినటు వంటి విజయాలు, ముల్కీ నిర్ణయాలు, జెంటిల్మెన్ అగ్రిమెంట్ ఇలాంటి వాటిని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరంగా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జరిగిన పరిణామాలు తెలంగాణ ఆవిర్భవించిన తరువాత జరిగినటువంటి అభివృద్ధి, కాలేశ్వరం ప్రాజెక్టు నుండి మిషన్ భగీరథ వరకు, 24 గంటల కరెంటు, రైతులకు ఉచిత విద్యుత్తు, రైతు బంధు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్, పాఠశాల ప్రిన్సిపాల్ భానూరు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, ఇన్చార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం : బిక్షపతి చారి

బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)

జిహెచ్ఎంసి 58వ డివిజన్లోని బిజెపి పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా 50వ డివిజన్ ఆఫీస్ నందు ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ ఆరు దశాబ్దాల ప్రజా ఆకాంక్ష, వేలాది మంది అమరవీరుల త్యాగాలు, విద్యార్థులుఉద్యోగులుప్రజల నిరంతర పోరాట ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని, తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన ప్రతి ఉద్యమకారుడికి, అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లుకు బలమైన మద్దతు ప్రకటించి, తెలంగాణ ప్రజల మనసుల్లో తెలంగాణ చిన్నమ్మగా నిలిచిపోయిన సుష్మా స్వరాజ్ని ఈ సందర్భంగా స్మరించుకుంటున్నామని, తెలంగాణ కోసం దశాబ్దాల పాటు ప్రజలు పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నో హామీలు, ఎన్నో ఆలస్యాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అభివృద్ధి, స్వాభిమానం దిశగా రాష్ట్రం మరింత ముందుకు సాగాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో 58వ డివిజన్ జనరల్ సెక్రటరీలు ధ్యాసాని తిరుపతిరెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్, రాష్ట్ర నాయకులు చెవ్వ శ్రావణ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు నీల రవి నాయక్, విజయలక్ష్మి రాజు, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బుచ్చి రాములు, ఉపాధ్యక్షులు లతా శ్రీ, రవీందర్ గౌడ్, శ్రీను నాయక్, మన్యం రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాగేష్, వెంకటేష్, భాస్కర్, రాజు, సుదర్శన్, రామ్ గోపాల్, రఘునాథ్, రాఘవేందర్ గౌడ్, రాము, నాగభూషణం, రామకృష్ణ, ప్రభాకర్, శాంత కుమార్, రమేష్, సత్యనారాయణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణను ఎవరో ఇవ్వలేదు

## ప్రజల పోరాటమే సాధించింది : సి. రవీందర్ రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (జూన్ 2 :

తెలంగాణ రాష్ట్రాన్ని ఎవరో ప్రసాదంగా ఇవ్వలేదని,కోట్లాది మంది ప్రజల పోరాటం, విద్యార్థుల త్యాగాలు,అమరవీరుల బలిదానాలతో సాధించుకున్న స్వాభిమాన రాష్ట్రం తెలంగాణ అని యాలాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సి. రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాలాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమం కేవలం రాజకీయ పోరాటం కాదని, అది నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవ ఉద్యమమని అన్నారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువవదన్నారు.రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడి సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఉద్యమ ప్రదాత మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో సాగిన తెలంగాణ ఉద్యమం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని తెలిపారు.రాష్ట్ర సాధన వెనుక ఉన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాలాల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు పి. మల్లారెడ్డి,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్, యాలాల సోసైటీ వైస్ చైర్మన్ వడ్డే రాములు, సీనియర్ నాయకులు శివకుమార్,కుర్వ వెంకటయ్య,చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యమ ప్రదాత మాజీ సీఎం
కెసిఆర్ ఆధ్వర్యంలో ఆవిర్భావ
వేడుకలు ఘనంగా
తెలంగాణను ఎవరో ఇచ్చింది కాదు... పోరాడి
సాధించుకున్న స్వాభిమానం
అమరవీరుల త్యాగాలే తెలంగాణ రాష్ట్రానికి పునాది
లితెలంగాణ ఆత్మగౌరవ జెండాను
ఎగరవేసిన రోజు జూన్ 2
ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు
అందించాల్సిన బాధ్యత అందరిది



# గ్రంథాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,జూన్ 02(హైదరాబాద్ మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) గోలి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఈఓ గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ అనేకమంది అమరుల త్యాగాల ఫలంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కొనియాడారు. విద్యార్థులు, యువత తెలంగాణ ఉద్యమ చరిత్రను, అమరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బందితో పాటు స్థానిక ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు



# నరాలు తెగేదాకా సాగిన ఉద్యమం

- తెలంగాణ కోసం పోరాడిన త్యాగాలు మరపురానివి
- షాద్‌నగర్ తెలంగాణ ఉద్యమకారుడు కె. వంశీకృష్ణ


షాద్ నగర్ (హైదరాబాద్ మిర్రర్ ) :

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాల్లో పాల్గొని, లాఠీ దెబ్బలు, కేసులు, జైలు జీవితాలు ఎదుర్కొంటూ పోరాడిన రోజులు జీవితంలో మరపురానివని తెలంగాణ ఉద్యమకారుడు కే. వంశీ కృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరాలు తెగేదాకా సాగిన ఉద్యమం, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో అనేక ఇబ్బందులు ఎదురైనా, రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుకు సాగామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కలిగిన ఆనందం, ఆత్మగౌరవం, సంతృప్తి మాటల్లో చెప్పలేనివని ఆయన అన్నారు. ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన వంశీకృష్ణ, తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రగతి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం చేసిన త్యాగాలు, సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి అని ఆయన పేర్కొన్నారు.




# అహింస మార్గంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం : కప్పాటి పాండురంగారెడ్డి

బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)



దేశ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, అహింసాయుత మార్గంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుంటున్న తరుణంలో, మంగళవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన ఒక ఉద్యమకారుడిగా ఈ వేడుకల్లో భాగస్వామిని కావడం తనకు ఎంతో గర్వంగా ఉందంటూ ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ ఉద్యమ ప్రస్థానంలో భాగస్వామ్యం గొప్ప అనుభూతి 2001 ఏప్రిల్ 27న ఊపిరి పోసుకున్న తెలంగాణ రాష్ట్ర సమితి ద్వారా మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనే అవకాశం నాకు దక్కింది. కందుకూరు మండల మొట్టమొదటి పార్టీ కన్వీనర్‌గా, మండల అధ్యక్షుడిగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్‌గా, రాజకీయ జేఏసీ అధికార ప్రతినిధిగా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఉద్యమ నాయకుడితో కలిసి నడిచే అరుదైన అవకాశం నాకు లభించింది. సంవత్సరాల పాటు సుదీర్ఘంగా, శాంతియుతంగా, అహింసా మార్గంలో సాగిన ఉద్యమం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది. ఎందరో అమరవీరుల ఆత్మబలిదానాలు, ఉద్యమకారుల పోరాటాలు అన్ని వర్గాల ప్రజల క్రియాశీలక భాగస్వామ్యం, రాజకీయ జేఏసీ తోడ్పాటుతో తెలంగాణ ప్రజల దశాబ్దాల కల 2 జూన్ 2014న సాకారమైంది. ఉద్యమ కాలంలో ఎన్నో అవమానాలను, ఆటుపోట్లను, ఆర్థిక నష్టాలను, వ్యక్తిగత ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ ప్రజల ఆశీర్వాదంతో, భగవంతుడి దయతో ఉద్యమకారుడిగా నిలదొక్కుకోగలిగానని, స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సేవలు అందించే అవకాశం రావడం, నేడు ఈ 12వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గర్వంగా పాల్గొనడం తన జీవితంలోనే అత్యంత గొప్ప అనుభూతిని ఇచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

# గోపీ మృతి పాత్రికేయ వృత్తికి తీరని లోటు

## - టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:

సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కూరాకుల గోపీ మృతి పాత్రికేయ వృత్తికి తీరని లోటని ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. మంగళవారం ఉదయం ఆకస్మికంగా అనారోగ్యం పాలైన ఆయన్ను టీడబ్ల్యూజేఎఫ్ నేతల సహకారంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. అత్యవసర చికిత్స అందుతుండగానే బీపీ రికార్డు నమోదు కాకపోవటం, కార్డియాక్ అరెస్ట్ దయాబెటిక్ పేషెంట్ అయిన ఆయనకు కాలికి గాయంతో ఇన్ఫెక్షన్ శరీరమంతా వ్యాప్తి చెందటంతో తుదిశ్వాస విడిచారు. గతంలో వివిధ పత్రికలు చానల్స్ లో రిపోర్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం జనంసాక్షి దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్ చార్జిగా పనిచేస్తున్నారు. నిరంతరం జర్నలిస్టుల సంక్షేమం సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే గోపీ మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్ కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్ మానుకొండ రవికిరణ్ ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు తురగ రాజేంద్రమూర్తి గరిడేపల్లి వెంకటేశ్వర్లు స్టేట్ కౌన్సిల్ మెంబర్ మధుశ్రీ జిల్లా కమిటీ సభ్యులు కొత్త యాకేష్ జానీపాష నూకల రామచంద్ర మూర్తి కొమిరె నాగేశ్వరరావు సంతోష్ చక్రవర్తి ఇర్షాద్ కామళ్ల వెంకట్ టీబీజేఏ నాయకులు గణేష్ అర్షద్ గోపి కిరణ్ తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు. గోపీకి భార్య క్రాంతి ఇద్దరు కుమార్తెలు తేజస్విని యశస్విని ఉన్నారు.

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సంతాపం

సీనియర్ జర్నలిస్టు కూరాకుల గోపీ మృతికి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అడ్ హక్ కమిటీ ఓ ప్రకటనలో సంతాపం తెలిపింది. కమిటీ అధ్యక్షుడు రామచందర్ ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య కార్యదర్శులు రాజశేఖర్ చంద్రశేఖర్ గుడిగే రఘు తదితరులు ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

### జర్నలిస్ట్ కూరకుల గోపి మృతి పట్ల మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

ఖమ్మం, హైదరాబాద్ మిర్రర్ బ్యూరో : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి 'జనంసాక్షి' బ్యూరో ఇన్‌చార్జి, సీనియర్





జర్నలిస్ట్ కూరకుల గోపి ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గోపి మరణవార్త తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. జర్నలిజం రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గోపి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని, శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్ట్ గోపి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలి

**సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

**సిపిఐ జిల్లా కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు**

మంచిర్యాల జూన్ 02 (హైదరాబాద్ మిర్రర్ )

పాలక ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు సీపీఐ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పన్నెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన పార్టీలను, సంఘాలను ఉద్యమకారులను గుర్తించాలన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ కారులకు న్యాయం చేయాలని, ఉద్యమ కాలంలో తెలంగాణ కోసం అమరులైన ఉద్యమ కారుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. గత పదేళ్లలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ కారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారుల కోసం కమిటీ వేయడం సంతోషకరమని, కమిటీలతో కాలయాపన చేయకుండా ఉద్యమ కారులకు సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఖలీందర్ అలీఖాన్ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు,జోగుల మల్లయ్య, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ,దెవి పోచన్న,కామెర దుర్గరాజ్,మిర్యాల రాజేశ్వర్ రావు, కాదండి సాంబయ్య,,ఎగుడ మొండి,పుజారి రామన్న,కుంచాల శంకరయ్య, పార్టీ ప్రజాసంఘాల నాయకులు తాళ్ళపెల్లి వీరయ్య,రొడ్డ నరేష్,బియ్యాల రాజేశం, రమేష్,నర్సయ్య,సిరికొండ రాయమల్లు,తదితరులు పాల్గొన్నారు



# కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**
**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**
**- కలెక్టర్ అనురాగ్ జయంతి, జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు -జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్**

**యాదాద్రి జిల్లా,జూన్ 2, హైదరాబాద్ మిర్రర్ :**

యాదాద్రి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ శ్రీ వాణి సంబధిత అధికారులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు హాజరైన ప్రజాప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు, రైతులు, కార్మికులు మరియు జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.నేడు మనం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని గర్వంగా, ఆనందంగా జరుపుకుంటున్నామని,అనేక త్యాగాలు, పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే అభివృద్ధి, సంక్షేమం, సుస్థిర ప్రగతికి ప్రతీకగా నిలిచింది.తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాన్నారు. వారి ఆశయాల సాధనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి మీతో పంచుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

**99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి మరియు సుపరిపాలన లక్ష్యంగా 2026 మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"ను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి శాఖ తన పరిధిలోని లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయడం మరియు అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయడం కోసం కార్యాచరణను కొనసాగిస్తోంది.ఈ 99 రోజుల కాలంలో పరిశుభ్రత, వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలు, ఉపాధి మరియు సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించబడుతోంది. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి సత్వర పరిష్కారాలు అందించే దిశగా పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోంది. పారదర్శకత, జవాబుదారీతనం, సేవల నాణ్యత పెంపు మరియు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలుగా కొనసాగుతున్నాయి."ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కేవలం సమీక్షా కార్యక్రమం మాత్రమే కాదు; ప్రభుత్వ పనితీరును మరింత బాధ్యతాయుతంగా, ఫలితాల ఆధారితంగా మార్చే ఒక సంస్కరణాత్మక ప్రక్రియగా కొనసాగుతోంది. ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పులు తీసుకురావాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోంది. రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపుతూ, ప్రజా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ ఈ ప్రణాళిక విజయవంతంగా కొనసాగుతోంది. భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో ప్రభుత్వం ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు మరింత కృషి చేస్తుంది. మన తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు, సమాజ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే వారు విద్యలో రాణించగలరనే నమ్మకంతో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత బలోపేతం చేస్తున్నాము. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు అల్పాహార పథకాన్ని కూడా విస్తృతంగా అమలు చేయనున్నాము. అంతేకాకుండా, రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహారం మరియు మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాము. దీనివల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందడంతో పాటు వారి చదువుపై మరింత ఏకాగ్రత పెరిగి మంచి ఫలితాలు సాధించే అవకాశం కలుగుతుంది.అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో ఎలిమెంటరీ స్కూల్ల ఏర్పాటు ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయనున్నాము. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రతి చిన్నారికి ఉత్తమ భవిష్యత్తును అందించాలన్నది ప్రభుత్వ సంకల్పం. ప్రజల సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్రంలోని రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల వరకు బీమా రక్షణ కల్పించే కొత్త పథకాన్ని కూడా ప్రవేశపెడుతున్నాము. కుటుంబ పెద్దకు ఏదైనా ఆపద సంభవించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా అందించేలా ఈ పథకం ఉపయోగపడుతుంది ఈ రెండు పథకాలు ప్రజల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు మరియు పేద కుటుంబాల ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన చర్యలుగా నిలుస్తాయని తెలిపారు.మన జిల్లాలో ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులలో 2 కోట్ల 17 లక్షల మహిళా ప్రయాణికులకు 113 కోట్ల 33 లక్షల రూపాయలతో ఉచిత ప్రయాణం కల్పించనైనది. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికారత మరియు వంట గ్యాస్ సిలిండర్లను తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో 500 రూపాయలకు ఎల్పిజి సబ్సిడీ సిలిండర్ ఇవ్వాలని సంకల్పించి, అందులో భాగంగా మన జిల్లాలో 1 లక్ష 28 వేల 282 మందిని మహాలక్ష్మి పథకం క్రింద అర్హులుగా గుర్తించి, 8 లక్షల 9 వేల 387 సిలిండర్ల ను అందచేసి 25 కోట్ల 91 లక్షల రూపాయల సబ్సిడీ మొత్తమును వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు 119 కోట్ల 90 లక్షల రూపాయల విలువ గల విద్యుత్ ను 1 లక్ష 52 వేల 168 మంది వినియోగదారులకు మార్చి 2024 నుండి జీరో బిల్ ఇవ్వడం జరుగుచున్నది.రైతుభరోసా పథకం క్రింద ఎకరానికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. వానాకాలం 2025-26 సంవత్సరంలో 2 లక్షల 33 వేల 418 మంది రైతులకు 306 కోట్ల 47 లక్షల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడము జరిగింది."రైతు బీమా పథకం ద్వారా మన జిల్లాలో 2025-26 సంవత్సరములో ఇప్పటివరకు మరణించిన 322 మంది రైతుల కుటుంబాలకు 16 కోట్ల 10 లక్షల రూపాయలు వారి నామిని ఖాతాలలో జమ చేయడం జరిగింది. మన జిల్లాలో 25 వేల 215 ఎకరాలలో ఉద్యాన మరియు మల్బరీ పంటలు సాగులో ఉన్నవి.ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలను అందిస్తున్నది. రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు, ఎరువులు, అంతర పంటల సాగు మరియు డ్రిప్ ఇరిగేషన్ కొరకు ఎకరాకు 50 వేల 918 రూపాయలు రాయితీ గా అందించడం జరుగుతున్నది. మన జిల్లాలో ఆయిల్ పామ్ విస్తరణ పథకం ద్వారా 5 వేల 143 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగును చేపట్టడం జరిగింది. 2025-26 సంవత్సరములో 715 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగును చేపట్టడం జరిగింది. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతోంది. జిల్లాలో 9 వేల 618 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, వాటి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే 4 వేల 591 ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తయ్యాయి. అలాగే నిర్మాణ దశను బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 222కోట్ల 95 లక్షలు జమ చేయడం జరిగింది. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన 361 గుడిసెల కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, గుడిసెలు లేని జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాము. ఈ సందర్భంగా రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా మరో 2 లక్షల కొత్త ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాను. జిల్లాలో ప్యాకేజీ-15 యొక్క ముఖ్య ఉద్దేశ్యం జిల్లాలో 63 వేల 300 ఎకరములకు సాగు నీరు అందించుటకు ఉద్దేశించబడినవి. ఇప్పటివరకు ఈ ప్యాకేజీ-15 యొక్క పనులు 617 కోట్ల రూపాయల వ్యయంతో 79.88% పనులు పూర్తి అయినవి.ప్రధాన కాలువ లైనింగ్ తుది పనులు పురోగతిలో ఉన్నవి. ప్యాకేజీ-16 ప్రధాన కాలువ 36.169 కిమీ నుండి 94 కిమీ పొడవు మొత్తం 55.51 కి.మీ పనులు 1059 కోట్ల 75 లక్షల రూపాయలతో ఒప్పందం చేయుట జరిగింది. ఈ ప్యాకేజీ ద్వారా మన జిల్లాలోని యం.తుర్కపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి, గుండాల, ఆలేర్, యం.ఆత్మకూర్, వలిగొండ, చౌటుప్పల్ మరియు నారాయణపూర్ మండలాలకు సంభందిత డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ద్వారా 1 లక్ష 65 వేల 500 ఎకరములకు సాగు నీరు అందించుటకు ప్రతిపాదించబడినవి. ఇప్పటివరకు ఈ ప్యాకేజీ పనులు 671 కోట్ల రూపాయలతో వ్యయంతో 60% పనులు పూర్తి అయినవి. జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన గంధమల్ల జలాశయశీ నిర్మాణము కొరకు గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, గారు శంకుస్థాపన చేసినారు. ఇట్టి జలాశయ నిర్మాణము 1.41 టీఎంసీ ల నీటి సామర్థ్యంతో 358 కోట్ల 16 లక్షల రూపాయలతో ఒప్పందం చేయడం జరిగింది. ఇట్టి జలాశయశీ భూ సేకరణ పనులు పురోగతిలో ఉన్నవి. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆలేరు నియోజకవర్గంలో 56 వేల ఎకరాల ఆయకట్టు మరియు 50 చెరువులను నింపడానికి వీలవుతుంది.ఇప్పటివరకు 27 కోట్ల 53 లక్షల రూపాయలు పరిహారము చెల్లించడం జరిగింది.బునాదిగాని, పిల్లాయిపల్లి మరియు ధర్మారెడ్డి కాలువలు బునాదిగాని కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 195 కోట్ల రూపాయలతో ఒప్పందం జరిగింది. ఈ కాలువ ద్వారా 14 వేల 575 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది మరియు చెరువుల క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. భూసేకరణ వివిధ దశలో ఉన్నది. పిల్లాయిపల్లి కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 58 కోట్ల 30 లక్షల రూపాయలతో ఒప్పందం జరిగింది. ఈ కాలువల యొక్క పనులు పురోగతిలో ఉన్నవి ఈ కాలువ ద్వారా 16 వేల 525 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది మరియు సుమారు 84 చెరువుల క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది.ధర్మారెడ్డి కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 84 కోట్ల రూపాయలతో ఒప్పందం జరిగింది. ఈ కాలువల యొక్క పనులు పురోగతిలో ఉన్నవి ఈ కాలువ ద్వారా 12 వేల 661 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది మరియు 5 వేల 126 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 6 లక్షల 89 వేల పని దినాలు కల్పించి 21 కోట్ల 51 లక్షల రూపాయలు ఖర్చుచేయనైనది. మన జిల్లాలో వృద్దాప్య, వితంతు, వికలాశీగుల, కల్లుగీత, చేనేత, ఒంటరి మహిళలు మరియు బీడి కార్మికులు మొత్తం 96 వేల 334 మంది లబ్దిదారులకు నెలకు 24 కోట్ల 52 లక్షల రూపాయల పెన్షన్ ను పంపిణి చేయడము జరుగుచున్నది.ఈ ఆర్ధిక సంవత్సరములో మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా ఋణాల పంపిణి కార్యక్రమం క్రింద 629 కోట్ల 35 లక్షల లక్ష్యం నిర్ణయిశీచగా ఇప్పటివరకు 32 కోట్ల 22 లక్షల ఋణ సదుపాయం కల్పించనైనది.మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్త్రీ నిధి పథకం ద్వారా 86 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల 72 లక్షల రూపాయలు మంజూరి చేయడము జరిగింది.

**పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ**

జిల్లాలోని (6) మున్సిపాలిటీలలోని బ్యాంకు లింకేజి ద్వారా 2026-27 సంవత్సరశీలో ఇప్పటి వరకు 139 స్వయం సహాయక సంఘాలకు 18 కోట్ల 81 లక్షల రూపాయలు మంజూరి చేయడము జరిగింది మరియు స్త్రీ నిధి పథకం ద్వారా 56 స్వయం సహాయక సంఘాలకు 24 లక్షల రూపాయలు మంజూరి చేయడము జరిగింది. జిల్లాలో ప్రతి నెల 515 రేషన్ షాపుల ద్వారా అర్హత కలిగిన 2 లక్షల 50 వేల 789 కుటుంబాలకు 5 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణి చేయడం జరుగుచున్నది.జిల్లాలో 2025-26 యాసంగి సాగుకు సంబంధించి 359 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2 లక్షల 75 వేల 686 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 25 వేల 712 రైతుల నుండి కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించి వారికి 442 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలలో జమచేయడం జరిగింది. కాగా, సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు 500 రూపాయలలు బోనస్ గా చెల్లించటం జరిగింది.మార్చి 6 2026 నుండి మార్చి 15 2026 వరకు గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్ లను సందర్శించి ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొని జిల్లా వ్యాప్తంగా పారిశుధ్యం, పచ్చదనం మరియు ప్రజా సౌకర్యాల మెరుగుదలకు జిల్లా పరిషత్ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది మరియు 110 పెండింగ్ ఫైళ్లను పరిష్కరించడం జరిగింది. అదేవిధంగా ఆరోగ్యశాఖ, పోలీసు, రవాణా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, క్రీడలు యువజన సంక్షేమ శాఖ, మహిళా సంక్షేమం థీములలో వివిధ కార్యక్రమాల ను జిల్లా ప్రజా పరిషత్ నుండి ఉన్నత అధికారులు ఆధ్వర్యంలో నేరుగా పరివేక్షించడం జరిగింది. దీనిలో భాగంగానే ప్రగతి ప్రణాళికపై గ్రామస్థాయిలో తేదీ 02 ఏప్రిల్ 2026 న మండల స్థాయిలో తేదీ 16 ఏప్రిల్ 2026 న నియోజకవర్గం స్థాయిలో తేదీ 02 మే 2026న మరియు జిల్లా స్థాయిలో తేదీ 22 మే 2026న విజయవంతంగా సమావేశాలు నిర్వహించడం జరిగింది. 2025-26 వరకు గ్రామపంచాయితీల పన్నుల డిమాండ్ 17 కొట్ల 17 లక్షల రూపాయలు మొత్తం కలెక్షన్ అయిన పన్నులు 15 కోట్ల 39 లక్షల రూపాయలు వసూలు చేయబడినవి. ప్రభుత్వ వసతి గృహాలలో నివశిస్తున్న బాల బాలికలకు డైట్ ఛార్జీలు 40 % మరియు కాస్మోటిక్ ఛార్జీలు 200 % పెంచడం జరిగింది. జిల్లాలో 95 ప్రభుత్వ వసతి గృహాలలో జిల్లా స్థాయి అధికారులు దత్తత తీసుకోని ప్రతి నెల వసతి గృహాలలో వినూత్నముగా నిద్ర చేయడం మరియు వసతి గృహాలలో సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుంది. ప్రతి ప్రభుత్వ వసతి గృహాలకు కామన్ మెనూ విధానమును పాటించడం జరుగుతుంది.

**షెడ్యూల్డు కులముల అభివృద్ధి:**

జిల్లాలోని 18 వసతి గృహములలో 1 వేయి 77 మంది విద్యార్థులకు, అలాగే 2 కళాశాల వసతి గృహాలలో 268 మందికి ప్రవేశం కల్పించడం జరిగినది. పోస్టు మెట్రిక్ మరియు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనముల ద్వారా 2025-26 సంవత్సరశీలో 3 వేల 169 మంది విద్యార్థినీ, విద్యార్థులకు 3 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరి చేయనైనది. బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా 2025-26 సంవత్సరశీలో ప్రవేశాల కొరకు 68 లక్ష 92 వేల రూపాయలు 109 మంది విద్యార్థులకు ఖర్చు చేయడం జరిగింది.జిల్లాలో 8 గిరిజన వసతి గృహాలలో 694 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ క్రింద 1 వేయి 156 విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 76 లక్షల 52 వేల రూపాయలు వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయడము జరిగినది. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి క్రింద నలుగురు గిరిజన విద్యార్థులకు 80 లక్షల రూపాయలు మంజూరీ చేయనైనది.

**వెనుకబడిన తరగతుల అభివృద్ధి:**

జిల్లాలో ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ 18 వసతి గృహములలో 1 వేయి 33 మంది విద్యార్థులకు వసతి కల్పిశీచుచున్నాము. 2025-26 సంవత్సరశీలో వసతి గృహల నిర్వహణకు 1 కోటి 23 లక్షల రూపాయల నిధులు ఖర్చు చేయడం జరిగినది.కళాశాల విద్యార్థులకు ఉపకారవేతనము క్రింద 2025-26 సంవత్సరమునకు 24 కోట్ల 33 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాగా 8 వేల 909 మంది విద్యార్థులకు 7 కోట్ల 28 లక్షల రూపాయలు నిధులు ఖర్చు చేయడం జరిగినది.విదేశాలలో ఉన్నత విద్య చదువుకొనుటకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మహాత్మ జ్యోతిభాపూలే బి.సి ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా 20 లక్షల రూపాయల అందచేయడం జరుగుతుంది. జిల్లాలో 03 మైనారిటీ గురుకుల మరియు జూనియర్ కళాశాలలో 840 మంది విద్యార్థులకు విద్యాబోధన జరుగుచున్నది. 2025-26 సంవత్సరమునకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ ద్వారా 1 వేయి 430 మంది మైనారిటీ విద్యార్థులకు 4 కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు చేయడము జరిగినది. రంజాన్ పండుగ 2026 సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ద్వారా మన జిల్లాలోని నిరు పేద ముస్లింలకు 5 లక్షల రూపాయలతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడము జరిగినది. జిల్లాలో సమగ్ర శిశు అభివృద్ధి పథకం ద్వారా 4 ప్రాజెక్టుల పరిధిలో 901 అంగన్ వాడీ కేంద్రాలు పనిచేయుచున్నవి.
ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 3 వేల 814 మంది బాలింతలకు, 4 వేల 999 మంది గర్భవతులకు మరియు 11 వేల 800 మంది 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు పోషక ఆహారం అందిస్తున్నాము. వికలాశీగులకు ఎకనామికల్ రిహబిటేషన్ అవార్డు 26 మందికి మంజూరి చేయనున్నాము. జిల్లాలో మార్చి 2026 లో జరిగిన 10 వ తరగతి పరీక్షలకు 8 వేల 918 మంది విద్యార్థులు హాజరు కాగా 8 వేల 766 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినారు. ఉత్తీర్ణతా 98.3 % కాగా 192 పాఠశాలలు 100 % ఉత్తీర్ణత సాదించడం జరిగింది.జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 32 ప్రభుత్వ సంబందిత జూనియర్ కళాశాలలు మరియు 22 ప్రైవేటు కళాశాలలు విద్యార్థులకు విద్యను అందిస్తున్నాయి. జిల్లాలో మార్చి 2026 లో జరిగిన వార్షిక పరీక్షలలో 12 వేల 332 మంది విద్యార్థులకు గాను 7 వేల 973 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి పలు కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో సేవల నాణ్యత పెంపు, మహిళల డిజిటల్ ఆరోగ్య ప్రొఫైలింగ్, మాతృ-శిశు ఆరోగ్య శిబిరాలు, ఎన్సిడి స్క్రీనింగ్, టీబీ నియంత్రణ కార్యక్రమాలు మరియు చేనేత కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మందికి ఆరోగ్య సేవలు అందించబడినాయి. అలాగే ఆరోగ్య వారోత్సవాల ద్వారా ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించబడింది.75వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 20 లక్షల 71 వేల మొక్కలను వివిధ శాఖల ద్వారా నాటి సంరక్షించుట జరుగుతుంది. 2026 సంవత్సరమునకు మొక్కలు నాటుటకు ప్రభుత్వశీ నిర్దేశించిన 16 లక్షల 72 వేల మొక్కలు లక్ష్యాన్ని వివిధ శాఖల ద్వారా జిల్లా వ్యాప్తశీగా నాటుటకు తగు ప్రణాళికలను రూపొందించుకొవటం జరుగుతుంది. మరియు 53 అటవీ బ్లాకులు ఉండగా ఇందులో 16 అటవీ బ్లాకులు ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్బన్ లశీగ్ స్పేస్ అభివృద్ధి చేసి ప్రజల సందర్శనార్థం ప్రారంబించుట జరిగినది.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తేది 08.05.2026 నాడు జిల్లాలో 15 మండలాలలో పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాలు మరియు కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 1 వేయి 57 పశువులలో గర్భకోశ వ్యాధులకు చికిత్స మరియు 285 మేలు జాతి దూడల ప్రదర్శన, వేసవిలో పశు పోషణలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 554 మంది రైతులు లబ్ది పొందినారు. ఈ సంవత్సరములో కేంద్ర ప్రభుత్వ మినీ కిట్ పథకం ద్వారా 75 % సబ్సిడీ పై 41 టన్నుల పశుగ్రాస విత్తనములు రైతులకు సరఫరా చేయడం జరిగింది. ఆలేర్ మరియు భువనగిరి నియోజకవర్గ పరిధిలో రెండు సంచార పశు వైద్య శాలలు 1962 టోల్ ఫ్రీ నెంబర్ తో నిరంతరంగా పని చేయుచున్నవి. జిల్లానందు 161 పెద్ద చెరువులు 469 చిన్న చెరువులు మరియు మూసి నది పరివాహక ప్రాంతంలో 20 చెరువులు కలవు. జిల్లాలో 178 మత్స్య పారిశ్రామిక సంఘాలు మరియు 12 మహిళా మత్స్య పారిశ్రామిక సంఘాల ద్వారా సుమారు 11 వేల 654 మంది మత్స్యకారులు జీవనోపాధి పొందుచున్నారు. 2025-26 సంవత్సరములో మత్స్యశాఖ ద్వారా 2 కోట్ల 80 లక్షల చేప పిల్లలను 630 చెరువులలో మరియు 10 లక్షల రొయ్య పిల్లలు 630 చెరువులలో విడుదల చేయడం జరిగిశీది.








**చేనేత మరియు జౌళి శాఖ:**

జిల్లాలో 7 వేల 636 చేనేత మగ్గాలు మరియు 2 వేల 240 మర మగ్గాలకు జియో ట్యాగింగ్ చేయబడినది. తెలంగాణ ప్రభుత్వశీ 2025-26 మరియు 2026-27 సంవత్సరములలో చేనేత మరియు అనుబంధ కార్మికుల కోసం " నేతన్నకు పొదుపు" పథకాన్ని ఏప్రిల్ 2025 నుండి అమలు చేసింది. ఈ పథకం ద్వారా 10 వేల 790 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు నమోదు చేసుకోగా 4 కోట్ల 34 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది. నేతన్నకు భీమా పథకములో అర్హులైన 10 వేల 686 మంది చేనేత కార్మికులను చేర్చడం జరిగింది. వివిధ కారణాలతో మరణించిన 189 మంది నేత కార్మిక కుటుంబాలకు 9 కోట్ల 95 లక్షల రూపాయలు నామినీలకు ఖాతాలలో జమ చేయడము జరిగింది. టి- ప్రైడ్ పథకం ద్వారా జిల్లా అవతరణ నుండి ఇప్పటివరకు 1 వేయి 5 మంది షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్డ్ తెగల మరియు దివ్యాంగులకు 27 కోట్ల 9 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరి చేయనైనది. ౹ావీజు+ూ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరములో 226 దరఖాస్తులకు 8 కోట్ల 55 లక్షల రూపాయలు బ్యాంకుల ద్వారా మంజూరి చేయడం జరిగింది.2024-25 సంవత్సరములో జ== నిధులతో 20 రోడ్ల నిర్మాణ పనులు మంజూరై (02) పనులు పూర్తి కాగా మిగిలిన పనులు పురోగతి లో ఉన్నవి మరియు వీ+చీ=జు+ూ ద్వారా 67 అంగన్వాడి భవన నిర్మాణ పనులు 5 కోట్ల 36 లక్షల రూపాయలతో మంజూరై, (02) పని పూర్తి కాగా మిగిలిన పనులు పురోగతి లో ఉన్నవి.రాష్ట్ర ప్రణాళిక నిధుల క్రింద 9 రోడ్లు పనులు మరియు 4 వంతెనలు 713 కోట్ల 56 లక్షల రూపాయలతో 181.2 కి.మీ మంజూరై 81.20 కి.మీ పూర్తి కాగా మిగిలిన పనులు పురోగతిలో ఉన్నవి.నాన్ ప్లాన్ నిధుల క్రింద 65 పనులు (300.10 కిలోమీటర్) 199 కోట్ల 56 లక్షల రూపాయలతో మంజూరై, 225.15 కి.మీ పనులు పూర్తి కాగా మిగిలిన పనులు పురోగతిలో ఉన్నవి మరియు రైల్వే సేఫ్టీ క్రింద ఆలేర్ లో రోడ్ అండర్ బ్రిడ్జి 11 కోట్ల రూపాయల తో మంజూరై, పని జరుగుచున్నది. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా స్కూల్లో కళాశాలలో మాదకద్రవ్యాలు అలవాటు వలన కలిగే దుష్పరిణామాలు గురించి అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. అలాగే పంతంగి గూడూర్ టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించి అందులో భాగంగా గంజాయి రవాణా చేసే వ్యక్తుల మీద నిఘా ఉంచి కేసులు నమోదు చేయడం జరిగినది. రామన్నపేట స్టేషన్ పరిధిలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద గంజాయి రవాణా చేసే వ్యక్తుల మీద కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 60 కేజీల డ్రై గంజాయి స్వాధీన పరుచుకొని, నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి ఆటో వాహనమును సీజ్ చేయడం జరిగినదితెలంగాణాకు వన మహోత్సవం కార్యక్రమశీలో భాగంగా 2025 సంవత్సరములో జిల్లా యందు 54 వేల 500 ఈత / ఖర్జూర మొక్కలు నాటడం జరిగింది. జిల్లాలో గీత కార్మికుల సంక్షేమ కార్యక్రమములో భాగంగా (05) మంది గీత కార్మికులకి, (05) మంది శాశ్వత వికలాశీగులకు మరియు (24) మంది తాత్కాలిక వికలాశీగులకు గాను 50 లక్షల 24 వేల రూపాయలు ఎక్స్ గ్రేషియా అందజేయడం జరిగినది. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ మన రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. నేరాల నియంత్రణకై జిల్లాలో అన్ని గ్రామాలలో, పట్టణాలలో ముఖ్యమైన కూడళ్ళలో 20 వేల 406 సి.సి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిశీది. జిల్లాలో సాంఘిక దురాచారాలపై అన్నీ ముఖ్యమైన ప్రాంతాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తూ ప్రజలలో సరియైన అవగాహన కల్పిస్తున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, బ్యాంకర్లకు మరియు శాంతి భద్రతలు పరిరక్షిస్తున్న పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు మరియు విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు తెలియచేస్తూ ఇదే స్ఫూర్తితో అందరము కలిసికట్టుగా పనిచేసి మన జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదాశీ. ఆ దిశలో మనమశీదరం అంకితమై శ్రమిస్తూ. తెలంగాణ రాష్ట్రం లో యాదాద్రి భువనగిరి జిల్లా ను అగ్రగామి గా నిలుపుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి పునాది వేసిన నాయకుడు కేసీఆర్ : రామిడి రామిరెడ్డి

బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి జాతీయ జెండా మరియు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఎందరో విద్యార్థులు, యువకులు, ఉద్యమకారులు మరియు అమరవీరుల త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తూ, వారి ఆశయాల సాధనే మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం గత పదేళ్లలో అన్ని రంగాల్లో విశేష అభివృద్ధిని సాధించిందని ఆయన గుర్తు చేశారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సంక్షేమ పథకాలు, గ్రామీణ మరియు పట్టణాభివృద్ధి కార్యక్రమాల ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. కేసీఆర్ దూరదృష్టి నాయకత్వం వల్లే తెలంగాణ ఆత్మగౌరవం ప్రపంచానికి చాటబడింది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి కోసం మనమంతా ఐక్యంగా ముందుకు సాగాలి. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ కి ప్రత్యేక స్థానం ఉంది. తెలంగాణ ఉన్నంత కాలం తెలంగాణ ఉద్యమ చరిత్ర చిరస్థాయిగా నిలిచి ఉంటుందని రామిరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మరియు స్వాభిమాన పరిరక్షణ కోసం అంతేకాకుండా మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మాజీ కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్, భీమిడి జంగారెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, పుట్టగల్ల సంతోష్, శ్రీనివాస్ యాదవ్, శివాని రెడ్డి, మణెమ్మ, గీత, గాయత్రి, సరిత తదితర నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## కాటేదాన్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గండిపేట : హైదరాబాద్ మిర్రర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని కాటేదాన్ డివిజన్ పరిధిలో ఘనంగా జెండా ఆవిష్కరన కార్యక్రమాలు నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆదేశాల మేరకు కాటేదాన్ డివిజన్ మైపిల్ హోటల్ బొడ్రాయి వద్ద జాతీయ జెండాతో పాటు, బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ 60 ఏళ్ల సుధీర్ఘ పోరాటాలు, ఎందరో విద్యార్థులు, యువకుల అమరత్వానికి ప్రతీక ఈ తెలంగాణ రాష్ట్రం అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో సాగిన మలిదశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాల పునాదులపూనే స్వరాష్ట్రం సిద్ధించిందన్నారు. ఆ అమరవీరుల బలిదానాలు ఎన్నటికి మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు గుమ్మడికుమార్, రమేష్‌ముదిరాజ్, లక్ష్మిరాజ్, నోముల రాముయాదవ్, యువజన అధ్యక్షులు అక్కెం రాఘవేందర్‌యాదవ్, రాజేష్‌యాదవ్, మైసిరెడ్డి, నరేష్, రాజు, గంజి రాజు, వెంకటరమణ, సంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సలీం, బాల్‌రాజ్, భాస్కర్ నేత, రాజు, గోపాల్‌నాయక్, ఆర్.కుమార్, గురుస్వామి, ఏర్వ సరిత మహేష్ నేత, సుగుణ, పద్మ, రాజ్‌కుమార్, చిరంజీవి, ప్రవీణ్, అశోక్, రామస్వామి, అనిల్, రామకృష్ణ, సంతు, శివ, కృష్ణముదిరాజ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ అధికారి కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్,జూన్ 02, హైదరాబాద్ మిర్రర్:

యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరులను స్మరించి... నివాళులు అర్పించి

రామకృష్ణాపూర్ జూన్ 02 హైదరాబాద్ మిర్రర్

రామకృష్ణాపూర్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రామాలయం చౌరస్తా ఏరియాలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద,స్థూప నిర్మాణ కర్తలు రామాలయం యూత్ ఆర్గనైజేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి, క్యాండిల్స్ వెలిగించి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామాలయం యూత్ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రెటరీ దండు సదానందం మాట్లాడుతూ... తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఎంతోమంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.ఆనాడు ఉన్న ఉద్యమ సమయంలో రామాలయం ఆధ్వర్యంలో మొదటిగా, "జై తెలంగాణ" నినాదంతో రైళ్లకు బస్సులకు, ఆటోలకు,కార్లకు,బైకులకు స్టిక్కర్లు వేసి ఉద్యమం ప్రారంభించి,అమరవీరుల స్థూపం నిర్మాణం చేసేందుకు స్థానిక ప్రజలు సహకారంతో విరాళాల సేకరించడం తోపాటు ఆ డబ్బులు సరిపోక వంటా వార్పు వంటి కార్యక్రమాలు చేసి తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేసి ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని,ఈ ప్రాంతంలో అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయడంతో అనేక ఉద్యమాలు ఇక్కడి నుంచి ప్రారంభమై ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు వచ్చిందని గుర్తు చేశారు.ఆనాటి ఉద్యమం కోసం పాటుపడిన ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక ఉద్యమాభి వందనాలు తెలిపారు.స్వరాష్ట్రం సాధించినప్పటికీ నీళ్ళు,నిధులు నియామకాలు తెలంగాణ రాష్ట్రానికి అందలేదని,ఇప్పటికి తెలంగాణ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య వెంటాడుతుందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప నిరుద్యోగుల బతుకులు మాత్రం మారడం మారడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం నిరుద్యోగుల కోసం నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమ సమయంలో పోరాటం చేసిన అమరులకు తుమ్మలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.ఈ ప్రాంతానికి నియోజకవర్గ ఎమ్మెల్యేగా,కార్మిక శాఖ మంత్రిగా ఉన్న వివేక్ వెంకటస్వామి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామాలయం యూత్ సభ్యులు జాడి శ్రీనివాస్,కంది మహేందర్ బాబు,గుజ్జ కిరణ్ కుమార్,జకినబోయిన కుమార్,గుత్తుల మహేష్ దుర్గ, సీపీఐ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.





## నారం గేటు ద్వారా స్థానికులకు రాకపోకల అనుమతి కల్పించాలని వినతి

గండిపేట్ :. హైదరాబాద్ మిర్రర్

రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్, ప్రేమావతి పేట్, శివరాంపల్లి, భవాని కాలనీ, కిస్మత్‌పూర్ తదితర బస్తీల ప్రజలకు నారం గేటు నుండి నేషనల్ హైవేకు వెళ్లేందుకు అనుమతి కల్పించాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం నారం డైరెక్టర్ మీనాక్షి సుందరం ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఐడీ ప్రూఫ్ ఆధారంగా రాకపోకలకు అనుమతి కల్పించే అంశాన్ని పరిశీలించి సహకరిస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోల్కొండగోషామహల్ ప్రభారి వై. శ్రీధర్, జిల్లా బీజేపీ కార్యదర్శి పి. మల్లేష్ యాదవ్, జోనల్ ఇన్‌చార్జ్ సోల్కర్ రెడ్డి, పి. రాజశేఖర్ రెడ్డి, హరికృష్ణ, రవీందర్, జి. యాదయ్య, ఇ. వేణు గోపాల్, పెంటయ్య, కవిత, పద్మావతి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

గండిపేట :

హైదరాబాద్ మిర్రర్ తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని తెలంగాణ పోలీస్ అకాడమీలో మంగళవారం సుదర్శన్ గ్రౌండ్‌లో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ముఖ్యఅతిథిగా హజరై జాతీయ పతకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అంతకు ముందు తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంత దిక్సూచిగా నిలిచిన ప్రొఫెసర్ కె.జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ట్రైనీ అధికారులు నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష బిస్త్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేది అనేక మంది విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, మేధావులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలు, ఆకాంక్షల ఫలితంగా ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ పోలీసులు అమలు చేస్తున్న పీపుల్ సెంట్రిక్ పోలీసింగ్, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలు ప్రజల విశ్వసాన్ని మరింత బలోపేతం చేశాయని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతూ సేవా దక్పథంతో పని చేయడం వల్ల దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలను గురితచి అసిస్టెంట్ డైరెక్టర్ టి.భరత్‌కు ఉత్తమ సేవా పతకం, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ గురువయ్యకు సేవా పతకం, రిజర్వ్ కానిస్టేబుల్ శివకు సేవా పతకాలను డైరెక్టర్ ప్రధాన చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ చేతన, డి.మురళీధర్, జి.కవిత, వెంకటేశ్వర్లు, కె.ఆర్.కె.ప్రసాద్, శ్రీరామమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, రాంబాబు, భరత్, ఇండోర్, ఔట్ డోర్ ఫ్యాకల్టీ సభ్యులు, అకాడమీ అధికారులు, సిబ్బంది, ట్రైనీ అధికారులు పాల్గొన్నారు.



## అమరవీరుల ఆశయాల సాధనే లక్ష్యం తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట్ :. ( హైదరాబాద్ మిర్రర్ )

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుని వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరాలని ఆకాంక్షించారు. అలాగే అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ "రైజింగ్ తెలంగాణ" లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్ దాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ్, సామా ఇంద్రపాల్ రెడ్డి, సరికొండ వెంకటేష్, కోరని బాలరాజు, పలుగుచెరువు మహేష్, రగడంపల్లి శ్రవణ్, అనుముల జాన్ పాల్, నయీం భాయ్, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సోమ శ్రీనివాస్ గుప్తా, జై ప్రకాష్, నరసింహ యాదవ్, సుధాకర్, రాజ్ కుమార్, గట్టయ్య, బాస శ్రీనివాస్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, ఓం ప్రకాష్, కృష్ణ, కాశీగారి యాదగిరి, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, గోపి, మామిడి శెట్టి శ్రీనివాస్ నేత, ఎల్లప్ప, అనంతం గౌడ్, బాబురావు, మహేష్, రాము, యేసు, యాంజల శేఖర్ నేత, నాని, ఆంజనేయులు, జగదీష్, మల్లేష్ కుమార్, సాయి, మాలిక్, భరత్, ప్రశాంత్, రాజు, శ్రీశైలం, లావణ్య, సుగుణ, నీలం, రమాదేవి, పుష్పమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కేశవత్ శంకర్‌రాథోడ్

గండిపేట :

హైదరాబాద్ మిర్రర్ రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కేశవత్ శంకర్‌రాథోడ్ తెలిపారు. ప్రీ ప్రైమ మరీ విద్యా విధానం ప్రభుత్వ పాఠశాలలో లేని కారణంగా ప్రైవేటీ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు సిద్ధమవుతున్న కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు ఇది ఒక శుభవార్తగా చెప్పుకోవచ్చు అని ఆయన తెలిపారు. రాజేంద్రనగర్ పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో అత్తాపూర్, హైదర్‌గూడ, బుద్వేల్, మైలార్‌దేవ్‌పల్లి, పద్మశాలిపురం, బాబుల్‌రెడ్డినగర్, దుర్గానగర్, ఎర్రబోడ, గణేష్‌నగర్, లక్ష్మీగూడా, మధుబన్ కాలనీ, లక్ష్మీగూడా నేతాజీనగర్, రాంబాగ్, శివరాంపల్లి, శ్రీరామ్‌నగర్, ఉప్పర్‌పల్లి, ఎన్‌టిఆర్‌నగడర్, సులేమాన్‌నగడర్, గగన్‌పహాడ్ యూపిఎస్, జెబినగర్ ఉర్దూ మీడియం గుర్తింపు పొందిన ఈ 20 పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రీ ప్రైమ మరీ విద్యా విధానాన్ని కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో ఫీజులను భరించలేని కుటుంబాలు ఆయా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆయన సూచించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెరుగైన సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు.



# గ్రామసభలు,వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

యాదాద్రి జిల్లా, జూన్ 2, హైదరాబాద్ మిర్రర్ :

ఈనెల జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ, పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటుగా గ్రామ సభల నిర్వహణపై మంగళవారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ సివి ఆనంద్ లు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ.. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 4, 6, 8, 10వ తేదీలలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి, ప్రజల్లో అనేక అంశాలపై అవగాహన కల్పిస్తూ, ప్రత్యక్ష ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించాలని సూచించారు.జూన్ నెల నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే రాష్ట్రంలో రైతాంగం స్థిరమైన వ్యవసాయం కోసం పంటల మార్పిడి దిశగా మారాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాల సన్నద్ధత, విస్తృత స్థాయి మొక్కల నాటకం, ఘన వ్యర్థాల నిర్వహణతో పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, స్థానిక నాయకుల భాగస్వామ్యంతో ప్రజల్లో చైతన్యం కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

అనంతరం డీజీపీ సివి ఆనంద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి, ప్రజలకు విస్తృత స్థాయిలో చేరువ కావాలని సూచించారు.ప్రజా సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు పోలీస్ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ...జూన్ 4,6,8,10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా గ్రామ సభలు, వార్డు సభలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలను కొనసాగిస్తూనే గ్రామ, వార్డు సభలను కూడా చేపట్టాలన్నారు .గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు అధికారులందరూ సమన్వయంతో పకడ్బందీగా





నిర్వహించి, విజయవంతం చేయాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాసర్ల శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్

చౌటుప్పల్, జూన్ 2, హైదరాబాద్ మిర్రర్ :

చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన కాసర్ల శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్ లు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.



# కెసిఆర్ ప్రభుత్వంలోనే అభివృద్ధి పలాలు

**- ఆందోజు శంకరాచారి**

హైదరాబాద్ మిర్రర్, నల్గొండ బ్యూరో :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందోజు శంకరాచారి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. వారు మాట్లాడుతూ అన్ని వర్గాలు, కులాలు,మతాలను ఏకం చేసి, పట్టుదలతో పోరాడి తెలంగాణ సాధించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఎంతో మంది విద్యార్థులు,యువత ప్రాణాలర్పించిన త్యాగఫలితమే ఈనాటి తెలంగాణ అని, కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా సాగిందని గుర్తుచేశారు.అమలు కాని హామీలు,ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను విస్మరిస్తోందని ఆయన విమర్శించారు.ఉద్యమ సమయంలో విద్యార్థులపై తుపాకీ ఎక్కుపెట్టి,నాడు ఆంధ్రా పాలకుల వద్ద మడుగులు నొక్కిన రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనే నైతిక అర్హత లేదని దుయ్యబట్టారు.యావత్ తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని,మరో రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేసి బంగారు తెలంగాణను నిర్మించుకుంటామని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అమరవీరుల ఆశయసాధనకు కాంగ్రెస్ కట్టుబడి ఉంటుంది: వోడ్నాల శ్రీనివాస్**

రామకృష్ణాపూర్ జూన్ 2 (హైదరాబాద్ మిర్రర్ )

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాతనపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అమరవీరుల స్తూపం వద్ద అంజలి ఘటించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.1969 ఉద్యమం నుంచి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు వేలాది మంది చేసిన త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు.అమరవీరుల ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.కేంద్రంలో రాజకీయ నష్టాలు ఎదురైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని కొనియాడారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం కోసం చెన్నూర్ ఎమ్మెల్యే జి.వివేక్ వెంకటస్వామి చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం భారీగా అప్పుల పాలైందని విమర్శించిన ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తూ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం వంటి హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అర్హులందరికీ ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో కాతనపల్లి మున్సిపాలిటీలో అంతర్గత రహదారులు,ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ,స్మశాన వాటికల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి వేగంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ కి వినతి పత్రం అందజేత

సంస్థాన్ నారాయణపురం, జూన్ 02(హైదరాబాద్ మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో యువజన సంఘం నాయకులు గంట నవీన్, యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో గంజాయి,డ్రగ్స్,సిగరెట్స్,మత్తు పదార్థాల నిర్మూలనకు సంబంధించిన వినతి పత్రం అందజేయడం జరిగింది. గ్రామంలో విచ్చలవిడిగా కొంతమంది యువకులు గంజాయి మత్తు పదార్థాలకు , బెట్టింగ్ లకు బానిస అయి విలాసాలకు , ఈజీ మనీ కోసం అలవాటు పడి వాళ్ళ వాళ్ళ కుటుంబలను రోడ్డుపాలు చేసుకుంటున్నారు. ఈ మత్తు పదార్థాలు , బెట్టింగ్ లు వీటన్నింటినీ వీలైన తొందరగా నిరమిలించాలని .. గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు, పంచాయతీ అధికారులకు సమర్పించడం జరిగింది అలాగే వీటిని నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి కార్యకలాపాలు వేగంగా పెరిగి, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయనీ వివరిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలి అని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..



# హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ :. ( హైదరాబాద్ మిర్రర్ )

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ 12వ వార్షికోత్సవాన్ని జూన్ 2, 2026న ఘనంగా నిర్వహించారు. అమీర్‌పేట్‌లోని స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లో గల హెచ్ఎండీఏ ప్రధాన కార్యాలయంలో ఈ వేడుకలు నిర్వహించారు.హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఆదేశాల మేరకు.. హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ (జనరల్) మరియు కార్యదర్శి (ఎఫ్ఏసీ) శ్రీవత్స కోట, ఐఏఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు ఆయన ఘన నివాళులర్పించారు.అనంతరం శ్రీవత్స కోట మాట్లాడుతూ.. రాష్ట్ర నిరంతర అభివృద్ధి, భావితరాల సంక్షేమం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బంగారు తెలంగాణ లక్ష్యాలు, ఆకాంక్షలను సాకారం చేయడంలో హెచ్ఎండీఏ ఉద్యోగులందరూ అంకితభావంతో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్లు ఆర్. ఉపేందర్ రెడ్డి (ఐఏఎస్), టి. వెంకన్నలతో పాటు చీఫ్ ఇంజనీర్ శ్రీ బి. రవీందర్, హెచ్‌జీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ సి హెచ్. పరమ్ జ్యోతి, ప్లానింగ్ డైరెక్టర్లు కె. విద్యాధర్, కె. యశ్వంత్ రావు, కె. వికాస్ మరియు ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గండిపేట్ :. హైదరాబాద్ మిర్రర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం జోనల్ అధికారులు పాల్గొన్నారు.



# ఊరూరా పండుగల తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

మునుగోడు హైదరాబాద్ మిర్రర్ (జూన్ 2):

మునుగోడు మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పెద్ద ఎత్తున్న జరుపుకున్నారు.ఊరు ఊర పంచాయతీ కార్యాలయాలు,ప్రజా సంఘాల ఆధ్వర్యములో జెండా ఎగురవేశారు.మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎస్సై ఇరుగు రవి కుమార్,తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ నరేష్,మండల పరిషత్ కార్యాలయం విజయభాస్కర్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తహశీల్దార్ నరేష్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మందుల సత్యం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ బాల ప్రసాద్,వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో సంబంధిత అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..అమరవీరులకు నివాళులు అర్పించారు.అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు..సర్పంచులు పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్,జంగిలి సునీతసాంబయ్య,అద్దంకి రామలింగయ్య,జాల జంగయ్య యాదవ్, నకిరేకంటి మురళి కృష్ణ, జక్కలీ మహేష్,వరికుప్పల భువనేశ్వరి విజయ్,దాసరి గోవర్ధన్, బొల్లం రమేష్, కదిరే లింగస్వామి,జీడిమడ్ల నిర్మల దశరథ,వెదిరే విజేందర్ రెడ్డి,మేకల శ్రీనివాస్ రెడ్డి, ఈద శరత్ బాబు, దోటీ కర్ణాకర్, బండారు శ్రీనివాస్ వివిధ గ్రామాల కార్యదర్శులు ,నాయకులు పాల్గొన్నారు.





Printed, published and edited by Makam Gangadhar H. No. 11-5-565, Bhagyalaxmi Towers, Venkateswara Colony, saroornagar, Ranga Reddy Dist. 500 035. T. GOwened by Makam Gangadhar and Printed at Ratna Graphics, H. No. 2-3-703/7, Tirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500013 T. G.H. No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Rangareddy Dist. 500 035. T. G. Editor & Managing Director : Makam Gangadhar +919393446188, PRGI No. TGTEL/2026/A1889